APTEL /25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 49 గుంటూరు, బుధవారం 29-10-2025 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



# పెను ముప్పు

## కాకినాడకు సమీపంలో తీరాన్ని తాకిన మొంథా తుపాన్

**అమరావతి, అక్టోబర్ 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి ఐఎండీ ప్రకటించింది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్లు వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. కాకినాడ-మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని తెలిపారు. పూర్తిగా తీరం దాటడానికి 3-4 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు.

### సాయంత్రం 5 తర్వాత

## అన్నీ క్లోజ్:



**కోనసీమ, అక్టోబర్ 28: (క్రైమ్ కౌంటర్ న్యూస్)** ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మన చేతిల్లో లేదని... కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవడం మాత్రం ప్రభుత్వ బాధ్యతని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. తుపాను పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ... పోలీసు, రెవెన్యూ శాఖలతో అనుసంధానమై పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. తీవ్ర ప్రభావిత ప్రాంతాల్లో రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని.. సాయంత్రం

2 లో

### ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా

## ముందస్తు జాగ్రత్తలు:

**అమరావతి, అక్టోబర్ 28(క్రైమ్ కౌంటర్ న్యూస్)** మొంథా తుపాన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈకి వెళ్లక ముందు సమీక్ష నిర్వహించారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి అనిత తెలిపారు. ఈ తుపాన్ పై ఇప్పటి వరకు ఆయన 12 సార్లు సమీక్ష నిర్వహించారని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రులు లోకేశ్, అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ తుపాన్ ప్రభావం 40 లక్షల మందిపై ఉందన్నారు. ఎక్కడా ప్రజల ప్రాణాలకు ముప్పు ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ తుపాన్ ప్రభావం ఉన్న 1,320 గ్రామాల ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించామన్నారు. 1906 షెల్టర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించామని.. వాటిని షెల్టర్లుగా మార్చామని వివరించారు. ఈ విపత్తు సమయంలో 11 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. రాత్రి 11.30 గంటలకు ఈ తుపాన్ ల్యాండ్ ఫాల్ అవుతుందని తాము అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తుపాన్ దిశను బట్టి సిబ్బందిని మోహరించామన్నారు. గతంలో పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు సీపీడబ్ల్యూ బృందాలను ఏర్పాటు చేసి జనరేటర్లు సిద్ధం చేశామని మంత్రి నారా లోకేశ్ గుర్తు చేశారు. అలాగే సెల్ టవర్ల



వద్ద జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మంగళవారం రాత్రి అంతా ఆర్టీజీఎస్‌లో ఉండి తుపానును మానిటరింగ్ చేస్తామన్నారు.

ఇక ప్రతి రెండు గంటలకు ఒకసారి సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తారని తెలిపారు. తుపాన్ తీరం దాటిన అనంతరం సహాయ, పునరావాస చర్యలను సకాలంలో నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీచ్‌లు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ల వద్దని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. తమకు సహకరించాలని ప్రజలకు మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బీచ్‌లకు వెళ్లి వీడియోలు చేయడం సరికాదని పేర్కొన్నారు.తుపాన్ ప్రభావం నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఇప్పటికే తాము మాట్లాడామన్నారు. వందలాది గ్రామాలకు తీవ్ర ముప్పు పొంచి ఉందని.. వారిని తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు. ప్రజలు సైతం చెట్లు పడిపోయిన విషయాన్ని ఫొటోలు తీసి పంపితే వెంటనే వాటిని క్లియర్ చేస్తున్నామని వివరించారు. తుపాన్ అధిక ప్రభావం ఉన్న గ్రామాల్లో 10 నిమిషాల్లో రహదార్లు క్లియర్ చేయాలని సీఎం చంద్రాబాబు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. చాలా ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఇప్పటికే తొలగించామన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామన్నారు. వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా అలర్ట్‌లు పంపుతున్నామని తెలిపారు. రియల్ టైమ్‌లో రిపోర్టులను ప్రధాని కార్యాలయానికి ఎప్పటికప్పుడు పంపిస్తున్నామని చెప్పారు. ఇక రాత్రి 11.30 గంటల నుంచి రిలీఫ్ రీహ్యాబిలిటేషన్ వివరాలు సైతం ప్రధానికి తెలియజేస్తామన్నారు. నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు ఉండేలా వారితో ఇప్పటికే మాట్లాడినట్లు వివరించారు. అందరూ సిద్ధంగా ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమని మంత్రులు స్పష్టం చేశారు. శాటిలైట్ల ద్వారా కింద ఎంత నీరు ఉందో కూడా చూసే అవకాశం ఉందన్నారు. అందుకు తగినట్లుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులు ఇప్పటికే తీరానికి చేరుకున్నారని మంత్రులు నారా లోకేశ్, అనిత వివరించారు.

### రాజకీయాలకు అతీతంగా

## సహాయక చర్యలు..

**ఎన్టీఆర్: (క్రైమ్ కౌంటర్ న్యూస్)** మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని %ూూాజజ% చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా మన వంతు సహాయక



### పునరావాస శిబిరాల్లో

## వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి:



**అమరావతి, అక్టోబరు 28 (క్రైమ్ కౌంటర్ న్యూస్)** మొంథా తుపాను ప్రభావంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో ఇవాళ(మంగళవారం) మంత్రులు, పలు శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

2 లో

## రహదారులపై ఆంక్షలు



అమరావతి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో భారీ వర్షాల నేపథ్యంలో రహదారులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ అధికారులు ఆంక్షలు విధించారు. జాతీయ రహదారుల్లో ప్రయాణించే భారీ వాహనాలను ఇవాళ(మంగళవారం) రాత్రి 7 గంటల నుంచి నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు ప్రకటించారు. తుపాను ప్రభావిత జిల్లాల కంటే ముందుగానే ఏదైనా సురక్షిత ప్రాంతంలో వాహనాలు ఆపాలని సూచించారు. తుపాను నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయొద్దని అధికారులు కోరారు.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆర్టీసీ సేవలు బంద్ : రాఘవ కుమార్ మరోవైపు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆర్టీసీ బస్సులకు బ్రేక్ పడింది. మొంథా తుపాను కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బస్సులని నిలిపివేసినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్ ప్రకటించారు. ప్రయాణికులు ఎవరూ బస్టాండ్‌కి రావొద్దని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అన్ని డిపోల నుంచి ఆర్టీసీ బస్సులను నిలిపివేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కి వెళ్లే ప్రైవేట్ బస్సులు కూడా నిలిపివేశామని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రాఘవ కుమార్ సూచించారు.

# సాయంత్రం 5 తర్వాత అన్నీ క్లోజ్: మంత్రి అచ్చెన్నాయుడు

ఐదు గంటల తర్వాత రోడ్లన్నీ బ్లాక్ చేస్తామని ప్రకటించారు. భవనాలు కలిగిన వారు పేద కుటుంబాలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు పునరుద్ధరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మంత్రి తెలిపారు. ఎక్కడైనా చెట్లు కూలినా, రహదారులు మూసుకుపోయినా ఎన్డీఆర్ఎఫ్ దళాలు తక్షణమే చర్యలు తీసుకుంటాయని అన్నారు. నర్సాపురం, రాజోలులో తుపాను తీరం తాకే అవకాశం ఉన్న నేపథ్యంలో సాయంత్రం 5 గంటల తర్వాత ప్రజలంతా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. తుపాను సమయంలో ఎవరూ బయటకు రాకూడదని హెచ్చరించారు. ఆహారం, పాలు, తాగునీరు అన్ని పునరావాస కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని మంత్రి తెలిపారు. రైతాంగం, ఆక్వా రంగం ఆందోళన చెందవద్దని... పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. 'ఇది ఒక విపత్తు.. కానీ మనం కలిసికట్టుగా ఎదుర్కోవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యలు..

చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంలో నాయకులు ముందు నిలవాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు అందరూ.. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. రహదారులపై నీరు చేరడంతో.. చెరువులను తలపిస్తున్నాయి. పలు కాలనీలకు వరద నీరుతో జలదిగ్బంధం అయ్యాయి. మరోవైపు తుఫాను ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు.

## పునరావాస శిబిరాల్లో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి: సీఎం చంద్రబాబు

ఈ సమీక్షకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, అనిత, నారాయణ హాజరయ్యారు. తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. సహాయక చర్యలు, పునరావాసం, నష్టం అంచనా అంశాలపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. డ్రోన్లతో ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని సూచించారు. వాగులు పొంగే అవకాశం ఉన్నచోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లుపడకుండా పర్యవేక్షణ ఉండా లని మార్గనిర్దేశం చేశారు. లంక గ్రామాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు త్వరితగతిన తరలించాలని సూచించారు సీఎం చంద్రబాబు.విద్యుత్ సరఫరాపై ఫోకస్ పెట్టి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. తుపాను తీరం దాటిన తర్వాత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. పునరావాస శిబిరాల్లో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధికారులు – ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అయితే, ఈరోజు అర్ధరాత్రి వరకు సచివాలయంలోనే సీఎం చంద్రబాబు ఉ ఒడనున్నారు. మొంథా తీవ్ర తుపాన్‌పై ఎప్పటికప్పుడు అధికారులతో చంద్రబాబు సమీక్షిస్తున్నారు. రెవెన్యూ, ఐటీ, హోంమంత్రి, అధికారులతో ఎప్పటికప్పుడూ మొంథా తుపాను వివరాలు తెలుసుకుంటున్నారు సీఎం చంద్రబాబు.

## తుఫాను బాధితులకు అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రం

ఏపీ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:**బాపట్ల జిల్లా, చీరాల మండలం, బుర్లల్లవరపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని బేరిపురం గ్రామానికి చెందిన తుఫాను బాధితులను చిన్నా%–%పెద్దా తేడా లేకుండా పునరావాస కేంద్రానికి తరలించారు. సుమారు 150 మందికి పైగా నిరాశ్రయులను ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఉంచి, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు అందిస్తున్నట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి జి. సరళ రాణి తెలిపారు.

ఆమె మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నైతృత్యంలో పునరావాస కేంద్రంలో మంచినీరు, ఆహార సదుపాయాలు, వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

అంతేకాకుండా, కొంతమంది ఉపాధ్యాయులు రాత్రింబగళ్లు విధులు నిర్వహిస్తూ, బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం సమయానికి అందజేస్తూ, నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్ సదుపాయం కల్పించారని వివరించారు. అదనంగా, వైద్య సిబ్బందిని నియమించి, అవసరమైన వారికి తక్షణ వైద్య సహాయం అందిస్తున్నారు.

?ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి పాల్గొన్నారు.

తుఫాను బాధితుల పట్ల సానుభూతి చూపుతూ, స్వచ్ఛంద దాత అరుణ ముందుకు వచ్చి 200 మందికి పైగా నిరాశ్రయులకు దుప్పట్లు అందజేశారు.



యోగదనం సహారా సమితి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుదిగా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి.

"నేతృత్వ అనుభవం,మీయొక్క విజయాలు, మరియు సామాజిక సేవ రంగంలో మీరు చేస్తున్న సేవలను గమనించి యోగదనం సహారా సమితి ఫౌండేషన్ కమిటీ మీకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగదనం సహారా సమితి రాష్ట్ర అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు అధికారిక ప్రకటన పంపించారు".మరియు మీ యొక్క నేతృత్వంలో యోగదనం సహారా సమితి ఫౌండేషన్ బాగా అభివృద్ధి చెందుతుందని మేము ఆశిస్తునం అని పేర్కొన్నారు, 2 సంవత్సరాలు అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.

10 రాష్ట్రాల అధ్యక్షులు ప్రకటించడం జరిగింది అందుల్లో నాపేరు ఉండడం చాలా సంతోషంగా ఉంది.నామీద నమ్మకంతో ఈబాధ్యతలు ఇచ్చిన యోగదనం సహారా సమితి ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారికి నాయొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నాను.యోగదనం సహారా సమితి ఫౌండేషన్ అభివృద్ధి చెందడానికి నావంతు కృషి చేస్తాను.

## ఆకాశ దీప వెలుగు.. ఆధ్యాత్మికతకు ప్రతీక



**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 28**కార్తిక మాసంలో ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆకాశ దీపాన్ని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి , శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు సోమవారం స్థానిక శాంతిపురంలోని శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో వెలిగించారు.

కార్తిక మాసంలో ఆకాశదీపం వెలిగించడం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ఆచారమని అర్చకులు తెలియజేశారు. ఏటా కార్తిక మాసం ప్రారంభం నుంచి పౌర్ణమి వరకు ఇళ్లపై కప్పు, దేవాలయ గోపురాలపై దీపాలు వెలిగించడం ద్వారా దేవతలు సంతో షిస్తారని, అజ్ఞానాంధకారం తొలగి జ్ఞానం ప్రసరిస్తుందని అర్చకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో తుమ్మా రాజేశ్వరి(ఎంపీటీసీ సభ్యురాలు), నల్లమిల్లి వెంకటమురళీకృష్ణారెడ్డి (ఎన్సీఆర్), తేతలి రామారెడ్డి(అద్దాల కొట్టు రాము), సత్తి విశ్వనాథ రెడ్డి, గొలుగూరి ధర్మారెడ్డి, పలాక శ్రీనివాసు, కొవ్వూరి గంగా ప్రసాద్ రెడ్డి, మాడుగుల లక్ష్మణ రావు, పలకా వెంకన్న, మల్లిడి శ్రీనివాసరెడ్డి, మండ శ్రీను,సాయిసీతారామ్, పసగాడ సాయి, సత్తి వీర రాఘవరెడ్డి,సత్తిబాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు.



**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 28.** బిక్కవోలు మండలం బలభద్రపురం వాస్తవ్యులు వెలగల కృష్ణా రెడ్డి సీతా రత్నం దంపతుల మనుమరాల తులాభారం వేడుక బిక్కవోలు మండలం బలభద్రపురం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరై చిన్నారిని అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు.ఆశీర్వదించారు ఈ సందర్భంగా తాతయ్య అమ్మమ్మ పడాల కమలా రెడ్డి లక్ష్మి దంపతులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## పల్నాడు జిల్లాలో 190 పునరావాస కేంద్రాల గుర్తింపు

**: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లా బ్యూరో ఎం ఎం. రవి రవి** భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లాలో 190 పునరావాస కేంద్రాలు గుర్తించామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. నరసరావు పేట డివిజన్ లో 159, సత్తెనపల్లి డివిజన్ లో 22, గురజాల డివిజన్ లో 9 పునరావాస కేంద్రాలను గుర్తించామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్షణ సహాయం కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 08647 252999 కి డయల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తండ్రి వర్ధంతి సందర్భంగా అన్నదానం.



**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 28** తన తండ్రే తనకు ఆదర్శం అని, ఆయనే తనకు గురువు, దైవం అని తేతల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ రోజు తన తండ్రి స్వర్గీయ సత్తిరెడ్డి వర్ధంతి సందర్భంగా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద లకు అన్నదానం చేసి మూడు పూటలా ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ సత్తి రెడ్డి ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు.

బలభద్రపురం గ్రామంలో ప్రజలు రాళ్లు కొట్టుకొనే రోజులలోనే సత్తి రెడ్డి వ్యాపారం చేసి ఆనాడే గ్రామ ఖ్యాతిని పెంచారు. ఎందరికో వ్యాపారం లో తర్ఫీదు నిచ్చి ప్రయోజకులు గా తీర్చిదిద్దారు. ఆయన వారసులుగా శ్రీనివాసరెడ్డి వ్యాపారం కొనసాగిస్తూ తండ్రి పేరు నిలబెట్టారు.

తన తండ్రి భూమి మీద లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఎప్పటికి మాతో వుంటాయని ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి సత్తి రెడ్డి ఆత్మ శాంతి కోరుతూ నివాళులు అర్పించారు.

## నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు. పల్నాడు జిల్లా కలెక్టర్



**క్రైమ్ కౌంటర్ పల్నాడు జిల్లా బ్యూరో ఎం రవి** ఈ నెల 29 తేదీ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు,అంగన్‌వాడీ పాఠశాలలు,కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు.

మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 29 తేదీ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చిన్న పరిశ్రమ శాఖలో షెడ్యూల్ కులాల వారికి సబ్సిడీ వేయటంలో అన్యాయం.-గార్లపాటి దాసు.



క్రోసూరు తేది 27/10/2025 మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఏపీ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గార్లపాటి దాసు మాట్లాడుతూ కేంద్రం చిన్న పరిశ్రమల వారిని ప్రోత్సహించడానికి చిన్న పరిశ్రమల శాఖ వారి ద్వారా గత రెండు సంవత్సరాలుగా ను 1500 కోట్లు మంజూరు చేసినారు. అయితే చిన్న పరిశ్రమల వారు జనరల్. ఓ బి సి మరియు బిసి.ఎస్టి. ఎస్సీలు గత రెండు సంవత్సరములు క్రితం బ్యాంకుల ద్వారా చిన్న పరిశ్రమలు మరియు జెసిబి లు. టిప్పర్లు. లారీలు. కార్లు. ఆటోలు. లోన్లు తీసుకున్నారు. వారికి ఇప్పటికే సబ్సిడీ పడక బ్యాంకులకు వడ్డీల కట్టలేక తికమక్క అవుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం వారం క్రితం 1500 కోట్లు మంజూరు చేయగా అధిక మొత్తం సబ్సిడీ జనరల్ వారికి ఓబీసీ వారికి బీసీ వారికి ఎస్టీ వారికి సబ్సిడీ మంజూరు చేసి షెడ్యూల్డ్ కులాలు వారికి అరకొరకగా సబ్సిడీ నిధులు విధిల్చి కుటమి ప్రభుత్వం. అధికారులు అన్యాయం చేస్తున్నారు. ఎస్టీ సోదరులు మంగళగిరిలోని చిన్న పరిశ్రమల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేయగా వారికి 500 కోట్లు. గత శనివారం రెండో శనివారం. ఆదివారం రెండు రోజులు సెలవు. అయితే అధికారులు ముడుపులు తీసుకుని సెలవులు పక్కనపెట్టి రాష్ట్రంలోని ఉన్న పరిశ్రమల వారికి. వారి అకౌంట్లకు సబ్సిడీలు కొట్టినారు. రాష్ట్రంలో షెడ్యూల్ కులాలు వారికి మరి ముఖ్యంగా పల్నాడు జిల్లా వారికి సబ్సిడీ నిధుల చెల్లించాలని గార్లపాటి దాస్ డిమాండ్ చేసినారు.

## అప్రమత్తంగా ఉండండి.. అధైర్యపడకండి -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**క్రైం కౌంటర్ మాచర్ల** మొంథా తుపాను ప్రభావంపై కూటమి ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్య పడవద్దని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థలు సంయుక్తంగా ఇచ్చిన నివేదికల ఆధారంగా తుపాను వల్ల సంభవించే నష్టాన్ని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసిందని చెప్పారు.రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రోజువారీగా పరిస్థితులను సమీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా టోల్ ఫ్రీ నంబర్లు జారీ చేసిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు.మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులను అప్రమత్తం చేశామని, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నేతృత్వంలో నిరంతర మానిటరింగ్ కొనసాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. తుపానుతో ప్రభావితులైన ప్రజలకు సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి మండలానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లను కేటాయించినట్లు చెప్పారు.ప్రజలు ఏ సమయంలోనైనా ఈ నంబర్లకు సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా అధికారులతో పాటు కూటమి ప్రభుత్వం కార్యకర్తలు కూడా ప్రజా సేవా కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

మండలాల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లు:

- కారంపూడి మండలం %– 70930 04566
- దుర్గి మండలం %– 95732 71041
- రెంటచింతల మండలం %– 99899 91002
- వెల్దుర్తి మండలం %– 63005 02015
- మాచర్ల మండలం %– 63028 17715
- మాచర్ల మున్సిపాలిటీ %– 98499 05838

## విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి సవిత గారు

**ముప్పాళ్ళ మండలం మాదలలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను మరియు రాజుపాలెం మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ వసతి గృహాలను తనిఖీలు చేసిన బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు సవిత గారు, పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు**

**విద్యార్థుల తో కలసి భోజనం చేసిన మంత్రి వర్యులు సవిత గారు శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు...**

**మొంథా తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి.. వార్డెన్లు, 24 గంటలు హాస్టళ్లలో ఉండాల్సిందే.**

**విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలి.. హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.**

**విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు తక్షణమే వైద్యం అందించాలి : మంత్రి సవిత**

**శాశ్విత భవన నిర్మాణాలకు కృషి చేస్తాం....**





రాజుపాలెం: సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాజుపాలెం కేంద్రంగా బిసి బాలుర వసతి గృహం, మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాలకు శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తానని బీసీ వెల్ఫేర్ మంత్రి సవితగారు చెప్పారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో శిధిలావస్థకు గురైన బీసీ బాలుర వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి సవితగారు వసతి గృహంలోని గదులు లోపలికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మంత్రి గారు మాట్లాడుతూ ఈ వసతి గృహంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని అధికారులను అడిగారు 120 మంది పిల్లలు ఉన్నారని సమాధానం చెప్పడంతో ఎక్కువ మందే ఉన్నారు, వారందరిని సురక్షిత భవనంలోకి తరలించాలని ఆదేశించారు. సురక్షిత భవనమును తీసుకొని పిల్లలందరినీ అందులోకి తరలించాలని చెప్పారు. సంబంధిత శాఖ అధికారి ఈ భవన మరమ్మత్తుల నిమిత్తం రూ 4 లక్షలు పైన నిధులు మంజూరయ్యా అని చెప్పగా ఈ వసతి గృహానికి రూపాయి ఖర్చుపెట్టిన వేస్ట్ అని అన్నారు వెంటనే భవనమును అద్దెకు తీసుకొని పిల్లలను అందులోకి మార్చాలని చెప్పారు నూతన భవన నిర్మాణానికి ఇక్కడ ఎంత స్థలం ఉందని వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ భవనం నిర్మాణం తో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో కేటాయించిన స్థలంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాన్ని కూడా నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

చదువుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.... చదువుపైకూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శిథిలవస్థలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని మంత్రి సవిత గారు,స్థానిక శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ తో కలిసి ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషికి ఆహారం తర్వాత చదువు ఎంతో అవసరమని చెప్పారు.శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు కోరిన విధంగా బీసీ బాలుర వసతి గృహం మహాత్మ జ్యోతిబా పూలే బాలికల వసతి గృహ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. వసతి గృహాన్ని పరిశీలించడానికి రావడం అభినందనయం... శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ప్రస్తుతం నెలకొన్న వాతావరణ దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు బిసి వసతి గృహాల్లో పరిస్థితి ఎలా ఉందో చూడమని మంత్రి సవిత గారికి చెప్పడంతోనే ఆమె స్వయంగా వచ్చి రాజుపాలెం లో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించటం అభినందనీయమన్నారు. బీసీ బాలుర వసతి గృహంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహ నిర్మించేందుకు హామీ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పత్తిరైతులకు సర్కార్ శుభవార్త.. రేపటి నుంచే





అమరావతి, అక్టోబర్ 28: రాష్ట్రంలో పత్తి రైతులకు ఏపీ ప్రభుత్వంశుభవార్త చెప్పింది. రేపటి (బుధవారం) నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు రేపటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. 2025–26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/– కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ) ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా (జిన్నింగ్ మిల్లుల ద్వారా) మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

## పందిళ్ల పల్లిలో రహదారి పై కూలిన మహా వృక్షం - సహాయక చర్యల్లో వేటపాలెం ఎస్సై జనార్ధన్ సిబ్బంది ముందుండి సేవలు







**వేటపాలెం క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం:పందిళ్ల పల్లి గ్రామంలో రహదారిపై ఆకస్మాత్తుగా ఒక భారీ వృక్షం విరిగి పడటంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో రహదారి పూర్తిగా మూసుకుపోయి వాహన రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై జనార్ధన్ గారు, ట్రైని ఎస్సై జగ్జీవన్ గారు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తక్షణమే సహాయక చర్యలు చేపట్టారు. తీవ్ర వర్షం, బలమైన గాలులు కొనసాగుతున్నప్పటికీ ఎస్సై జనార్ధన్ గారు ఎలాంటి భయాన్ని లెక్కచేయకుండా తన సిబ్బందితో కలిసి కష్టపడి చెట్టును తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. గంటలపాటు శ్రమించిన ఫలితంగా రహదారిపై పడిన చెట్టును పూర్తిగా తొలగించి, మార్గాన్ని మళ్లీ సులభంగా రాకపోకలకు అనువుగా మార్చారు. స్థానికులు వేటపాలెం పోలీసు సిబ్బంది చూపిన వేగం, చురుకుదనం పట్ల ప్రశంసలు కురిపించారు. ప్రజల భద్రత కోసం ఎప్పుడైనా ముందుండే వేటపాలెం ఎస్సై జనార్ధన్ గారు మరియు వారి బృందానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎడతెరపిలేని వర్షాలు.. జనజీవనం అస్తవ్యస్తం

నెల్లూరు, అక్టోబర్ 28: మొంథా తుపాను రాష్ట్రాన్ని వణికిస్తోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుంభవృష్టిగా వర్షాలు పడుతున్నాయి. మొంథా తుపానుతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. భారీ వర్షాలకు డ్యాంలు, నదులు, రిజర్వాయర్లు, వాగులు, వంకలు, కాలువలు నిండుకుండుల్లా మారాయి. వర్షాలకు వెయ్యి హెక్టర్లలో వరి, వేరుశెనగ, మినుము, పెసర, కూరగాయల పంటలు నీటమునిగాయి. సముద్రంలో రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. తీరంలో పలు చోట్ల 50 అడుగుల నుంచి 100 అడుగుల మేర సముద్రం ముందుకొచ్చిన పరిస్థితి. మర్రిపాడు మండలం రామానాయుడుపల్లెలో ఈతకెళ్లిన 13 ఏళ్ల బాలుడు మృత్యువాతపడ్డాడు. ఇక వర్షాల నేపథ్యంలో ఈరోజు (మంగళవారం) జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు రద్దు చేశారు. గ్రామాల్లోనే ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ యంత్రాంగంతో కలెక్టర్, ఎస్పీ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.